ప్రజాశక్తి

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

విస్తరిస్తున్న డయేరియా

146కు చేరిన కేసులు - 84 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో డయేరియా కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఆరు రోజులుగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 146 మంది గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చేరారు. వీరిలో 62 మంది డిశ్చార్జి కాగా 84 మంది ఇంకా చికిత్స పొందుతున్నారు. కలుషిత నీటితోపాటు నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల కూడా ఎక్కువ మంది డయేరియా బారిన పడినట్లు అధికారులు గుర్తించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నగరపాల సంస్థ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.

అడవితక్కెళ్లపాడు ప్రాంతంలో రంగుమారి వస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ సరఫరా చేస్తున్న నీరు.. ఇప్పటికే ప్రతిరోజూ మొదటి గంటపాటు ఇదేవిధంగా వస్తున్నాయి.

పాత గుంటూరు, సంగడిగుంట, నల్లచెరువు, ఆనందపేట తదితర ప్రాంతాల నుంచి ఎక్కువ కేసు నమోదవుతున్నాయి. పాత గుంటూరులో 34 కేసులు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. మున్సిపల్ కుళాయిల ద్వారా వచ్చే నీటితో పాటు ఆర్వో ప్లాంట్ల నుంచి మినరల్ వాటర్ పేరుతో సరఫరా అవుతున్న నీటిని తాగటం వల్ల ఎక్కువమంది అనారోగ్యానికి గురైనట్టు సమాచారం రావడంతో ఆ దిశగా కూడా తనిఖీలు చేపట్టారు. గత నెలరోజులుగా గుంటూరులో కురుస్తున్న అధిక వర్షాలు వల్ల పలు ప్రాంతాల్లో వర్షపు నీరు కాలవల్లోని డ్రెయినేజీ నీరు కలిసి పారటం వల్ల తాగునీటి పైపులైన్లలోకి కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాలు చేరుతున్నాయని ప్రజల చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి వస్తున్న నీటిని తక్కెళ్లపాడు రిజర్వాయర్లో పూర్తిస్థాయిలో క్లోరినేషన్ చేయకుండానే నగరంలోని రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నారని విమర్శలున్నాయి. పులిచింతల ప్రకాశం బ్యారేజ్ నుంచి వస్తున్న వరద నీటిలో బురద శాతం ఎక్కువగా ఉందని నగరపాలక సంస్థ అధికారులు 10 రోజుల క్రితమే గుర్తించినా క్షేత్రస్థాయిలో నీటి సరఫరాలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కూడా సమస్యలు ఏర్పడ్డాయి. ప్రధానంగా మురుగు కాల్వల్లో తాగునీటి పైపులు వెళ్లడం వల్ల కూడా కొన్ని

▶ 2లో

వ్యాధులు వ్యాపించకుండా పటిష్ట చర్యలు

డయేరియాపై వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తాగునీరు, పారిశుధ్యం పర్యవేక్షణతో పాటు అనారోగ్యకరమైన ఆహారం విక్రయాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ ఆదేశించారు. గుంటూరులో డయేరియా కేసుల కట్టడికి చేపట్టాల్సిన చర్యలపై వైద్యారోగ్య శాఖ, ప్రజారోగ్య ఇంజినీరింగ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఫుడ్‌సేఫ్టీ, జిజిహెచ్, మెడికల్ కళాశాల, జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో ఆయన సోమవారం సమీక్షించారు. డయేరియా, కలరా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తికి కారణాలు తెలుసుకునేందుకు బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. అనారోగ్య లక్షణాలున్న వారు స్థానికంగా ఉన్న ఆర్ఎంపీల వద్ద చికిత్స తీసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య చికిత్స చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు, బాలింతలు, గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరింత మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలని, పైపులైన్ల ద్వారా సరఫరా చేసే నీటిలో ఇబ్బంది ఉంటే వెంటనే దానిని నిలిపివేసి ట్యాంకర్ల ద్వారా క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని సూచించారు. వ్యాధులు నమోదవుతున్న ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, సక్రమంగా శుద్ధి చేయని వాటర్ ప్లాంట్ నుంచి ప్రజలు నీటిని వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో నీటిని తనిఖీ చేసి నిర్దేశిత ప్రమాణాలు లేని వాటర్ ప్లాంట్లను మూసి వేయించాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన ఆహార పదార్థాలు విక్రయించకుండా నిరంతరం తనిఖీ నిర్వహించాలన్నారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ గుంటూరులో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఇప్పటివరకు 146 మంది డయేరియా వ్యాధి లక్షణాలతో ఆసుపత్రిలో చేరారని, ప్రస్తుతం 84 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని మిగతావారు డిశ్చార్జ్ అయ్యారని వివరించారు. కేసులు నమోదైన ప్రాంతాల్లో తాగునీటిని పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించడంతోపాటు పారిశుధ్య కార్యక్రమాలు మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాత గుంటూరులో ఇద్దరు ముగ్గురు కంటే ఎక్కువగా డయేరియా కేసులు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

పరిస్థితి అదుపులో ఉంది

సమీక్ష అనంతరం వీరపాండ్యన్ మీడియాతో మాట్లాడుతూ జిఎంసి పరిధిలో డయేరియా

▶ 2లో

పసుపు గోడౌన్‌కు మళ్లీ సీల్

ప్రజాశక్తి దుగ్గిరాల : గతేడాది అగ్ని ప్రమాదానికి గురైన స్థానిక శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో వెనుక భాగంలో ఉన్న 1169 బస్తాల పసుపును అప్పట్లో అధికారులు సీలు వేయగా ఆ పసుపును కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం గ్రేడింగ్ చేస్తున్నట్లు కలెక్టర్, కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ దృష్టికి బాధిత రైతులు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కోల్డ్ స్టోరేజీని తహశీల్దార్ ఐ.సునీత, యార్డు సెక్రెటరీ జె.సుబ్బారావు సోమవారం విచారణ చేపట్టారు. గోడౌన్‌కు మళ్లీ సీల్ వేశారు. అయితే ఆ బస్తాలు తమకివ్వాలని బాధితులు కోరుతున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేశ్వరి, బాధితులు వి.వెంకటరామయ్య, జి.శ్రీహరి, వి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.శేషగిరి, విఆర్ఒలు పాల్గొన్నారు.

'పది' ధ్రువపత్రాల కోసం మళ్లీ ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరు నిర్మల సిబిఎస్ఇ స్కూల్ వద్ద గతేడాది పదో తరగతి పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఉదయం ఆందోళన చేపట్టారు. 2024 - 25 విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థుల సర్టిఫికెట్లు పాఠశాల ఆఫీస్‌లో మాయమైన ఘటనలో మంగళగిరి రూరల్ పోలీసులకు పాఠశాల యాజమాన్యం ఫిర్యాదు చేయగా కేసు నమోదు అనంతరం ఢిల్లీలోని సీబీఎస్ఈ బోర్డు కార్యాలయం నుండి డూప్లికేట్ సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. కాగా సదరు సర్టిఫికెట్ల పంపిణీకి సంబంధించిన సమాచారాన్ని స్కూల్ యాజమాన్యం తమకు

▶ 2లో

పని గంటల పెంపుపై కార్మికుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

రాష్ట్రంలో పని గంటలు పెంచుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రద్దు చేయాలని, 8 గంటల పనివిధానం కొనసాగించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పనిగంటల పెంపును నిరసిస్తూ గుంటూరు అంబేద్కర్ సర్కిల్ (లాడ్జి సెంటర్)లో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద సోమవారం నిరసన తెలిపారు. సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చిపెట్టేందుకు కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తున్నారని, కార్మికుల్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్రం బాటలోనే

గుంటూరు, నరసరావుపేటలో నిరసన తెలుపుతున్న కార్మిక, ప్రజా సంఘాలు

పయనిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో షెడ్యూల్ ఎంప్లాయిామెంట్స్‌లో పని చేసే కార్మికుల వేతనాలు గత 15-20 ఏళ్లుగా సవరించలేదని, వాటిని సవరించాలని కార్మిక సంఘాలు కోరుతున్నా వాటి గురించి పట్టించుకోకుండా, కార్మికల పని గంటలు పెంచటానికి మాత్రం ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. లేబర్

▶ 2లో

పురుగుల మందు తాగి కలెక్టరేట్‌కు..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన చట్టు బ్రహ్మం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. జొన్నలగడ్డ గ్రామంలోని తన ఇంటి స్థలాన్ని రెవెన్యూ అధికారులు మరొకరి పేరుపై నమోదు చేశారని, సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంతో ఇలా చేశానని చెప్పారు. పురుగు మందు తాగిన ఆయన కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చి అర్జీ ఇస్తుండగా వాంతులు చేసుకున్నారు. గమనించిన సిబ్బంది అతన్ని నరసరావుపేట ఏరియా అస్పత్రికి తరలించారు. ఇంటి విషయంలో బ్రహ్మయ్యకు సోదరులతో 2018 నుండి వివాదం ఉందని, నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్రహ్మం పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

విస్తరిస్తున్న డయేరియా

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో లీకులు ఏర్పడి నీరు కలుషితమవుతోంది. పైపులను మార్చాలని చాలా కాలంగా ప్రజలు కోరుతున్నా చర్యల్లేవు. మినరల్ వాటర్ ముసుగులో అమ్ముతున్న కాన్ వాటర్లలో పరిశుభ్రత లోపించిందని విమర్శలున్నాయి. ఈ నీటిలో కూడా కెప్సెల్ లా అనే బ్యాక్టీరియా ఉన్నట్లు గతేడాది అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. శారద కాలనీలో కూడా డయేరియా ప్రబలినప్పుడు పైపులైన్లలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని సమూలంగా మార్చారు. తాగునీటి సరఫరాలో క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ పెరగాల్సిన అవసరం ఉంది.

వ్యాధులు వ్యాపించకుండా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కేసులు నమోదైన వెంటనే పూర్తిస్థాయిలో నియంత్రణ చర్యలను చేపట్టి పరిస్థితిని పూర్తిస్థాయిలో అదుపు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ అధికారులు పూర్తిస్థాయిలో ట్రీట్ చేసిన నీటిని పరీక్షించి సరఫరా చేస్తున్నారన్నారు. సక్రమంగా ట్రీట్మెంట్ చేయని ఆర్వో ప్లాంట్ల నుంచి నీటిని తాగటం వల్ల ఎక్కువమంది అనారోగ్యానికి గురైనట్టు తెలిసిందన్నారు. మున్సిపల్ అధికారుల సరఫరా చేసిన నీటిని మాత్రమే ప్రజలు పూర్తిగా కాచి, చల్లార్చిన తర్వాత తాగాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పాత గుంటూరులోని 7 ప్రాంతాల్లో 34 కేసులు నమోదయ్యాయి అన్నారు. డయేరియా వ్యాధి లక్షణాలున్న వారందరికీ జిజిహెచ్‌లో ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నామన్నారు. తాగునీటిని పూర్తిస్థాయిలో క్లోరినేషన్ చేసి పరీక్ష చేసిన అనంతరం సరఫరా చేస్తున్నామని, పరీక్ష ఫలితాల్లో నిర్దేశిత ప్రమాణాలు లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా పూర్తిస్థాయిలో రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. ప్రజలు వంట గదిని మురుగుదొడ్లను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సమీక్ష అనంతరం వ్యక్తిగత శుభ్రతపై ప్రజాహితం జారీచేసిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇఎన్‌సి ప్రభాకర్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పది' ధ్రువపత్రాల కోసం మళ్లీ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

తెలియపరచడం లేదని, ఒరిజినల్ సర్టిఫికెట్ల గురించి ప్రశ్నిస్తుంటే దురుసుగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ గేటు వద్ద బైటాయించారు. ఇది తెలిసిన మంగళగిరి రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారుల్లో ఒకర్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు విచారణలో ఉండగా నిరసన సరికాదని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సూచించారు. కేసును త్వరతగతిన విచారించి విద్యార్థులకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీతో ఆందోళన ముగిసింది.

పని గంటల పెంపుపై కార్మికుల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

కోడ్‌లను, పనిగంటల పెంపును ఉపసంహరించుకోకుంటే కార్మికులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా పల్నాడు జిల్లా కన్వీనర్ డి,శివకుమారి మహిళలపై దాడులు పెరుగుతుంటే రాత్రి వేళల్లో పని ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు. గుంటూరులో ఎపిఎఫ్‌టియు జిల్లా నాయకులు మేకల రవికుమార్, మెడికల్ రిప్రజెంటెటీవ్ యూనియన్ రాష్ట్ర నాయకులు షేక్ అబ్దుల్ సలీమ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మణరావు, నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. నరసరావుపేటలో సిఐటియు నరసరావుపేట మండల కార్యదర్శి సిలార్ మసూద్, ఎఐటియుసి ఏరియా కార్యదర్శి యు.రంగయ్య, పికెఎస్ నాయకులు కె.ఏడుకొండలు, పీడీఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, కెవిపిఎస్ నాయకులు కె.కృష్ణ, సిఐటియు నాయకులు షేక్ చిన్న అల్లాబక్షు, సోమశేఖర్, వి.విజయలక్ష్మి, రంగనాయకులు, కోటేశ్వరావు, ఎం.ఆంజనేయులు, రాంబాబు, సుభాష్ చంద్రబోస్, రైతు సంఘం నాయకులు సత్యనారాయణరాజు, ఎఐటియుసి నాయకులు షేక్ సైదా, రాజు, నాగేశ్వరావు, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ఉద్యోగులు నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, ఒప్పంద కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా పవర్ జెఎసి ఆధ్వర్యంలో దశల వారీ ఆందోళనలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తొలుత నల్లచెరువు డివిజన్ ఆఫీసు నుంచి కలెక్టరేట్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. జెఎసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 81వేల మంది శాశ్వత ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు, పెన్షనర్లు ఉన్నారన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు యాజమాన్యాలను కోరినా ఎలాంటి స్పందనా రాలేదన్నారు. దీంతో ఆగస్టు 25న దశల వారీ ఆందోళనకు నోటీసులు ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు అన్ని యూనియన్ల లీడర్లు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ షిఫ్ట్ ఆపరేటర్లు, వాచ్మెన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్.సంజీవరావు, బి.సురేష్, జెఎసి నాయకులు ఎం.వీరాంజనేయులు, కె.విజయ్‌ప్రకాష్ పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికలాధికారి పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసికా తనిఖీల్లో భాగంగా సోమవారము గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ , జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి గోడౌన్‌లో భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. సిసిటివి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు . కార్యక్రమంలో డిఆర్ఒ ఖాజావలి, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బానిసత్వంలోకి మళ్లీనెట్టే చర్యలను సహించం

ప్రజాశక్తి- తాడేపల్లి

కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని, కార్మిక వర్గాన్ని మరలా బానిసత్వంలోకి నెట్టే విధానాన్ని అనుమతించబోమని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు హెచ్చరించారు. సోమవారం తాడేపల్లి, కఅష్ణ నగర్ లోని మున్సిపల్ మత్సర్ పాయింట్ల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బూరగ వెంకటేశ్వర్లు,వేముల దుర్గారావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పనిగంటలను 13 గంటలుగా పెంచుతామని ఎక్కడా చెప్పలేదు అని గుర్తు చేశారు. ఎనిమిది గంటల పనిని అధికారం వచ్చిన తర్వాత 13 గంటలకు పెంచటం రాష్ట్ర కార్మిక వర్గాన్ని నమ్మించి మోసం చేయటనని విమర్శించారు. కనీసం కొబ్బరినూనె, చెప్పులు, సబ్బులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ ఉన్నది అంటే, ఇంతకంటే సిగ్గుచేటు అయిన విషయం మరొకటి ఉందా అని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, సమ్మె కాలపు పొందాలను అమలు చేయాల నీ డిమాండ్ చేశారు. వి.సతీష్, మేరీ,నాని, లక్ష్మీ,కామాక్షి, రాంబాబు, బాలయ్య, సువార్త, అనూష, కొండయ్య, విమల, శిమోను, బాబ్జి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ పిజిఆర్ఎస్‌లో 15 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, తక్షణమే విడిపించాలని కోరుతూ సబ్ కలెక్టర్ పి జి ఆర్ ఎస్ లో సోమవారం అయితానగర్ వాసులు అర్జీ సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ సమస్యలపై 15 అర్జీలు దాఖలయ్యాయి. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఐదు, పురపాలక సంఘానికి సంబంధించిన నాలుగు, సబ్ ట్రెజరీకి సంబంధించి రెండు, పంచాయతీరాజ్, జడ్పీ సీఈఓ, పిడి డిఆర్డిఏ, రైల్వే శాఖకు సంబంధించి ఒక అర్జీ చొప్పున నమోదయ్యాయి. ప్రధానంగా అయితా నగర్ లో స్మశాన వాటిక ఆక్రమణలకు గురైందని, స్మశానానికి చాలినంత స్థలం లేదని, ఉన్న కొద్ది స్థలములోనే ఆక్రమణలు జరిగాయని, ఫలితంగా చనిపోయిన వారిని ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుందని వారు సబ్ కలెక్టర్కు వివరించారు. అక్రమణల తొలగింపుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ సమర్పించిన వారిలో సునీల్ సందీప్, పలువురు స్థానికులు ఉన్నారు.

రక్తదాతలే నిజమైన హీరోలు

ప్రజాశక్తి - పొన్నూరు

రక్తదానం చేయడం ద్వారా మరికొందరికి జీవితాన్ని బహుమతిగా ఇవ్వవచ్చని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమా శంకర్ అన్నారు. అసోసియేషన్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ బండారు హరీష్ తండ్రి రక్తం అవసరం కాగా వారి స్నేహితులకు విషయం తెలుసుకొని కాటూరి ఆస్పటల్‌కి వచ్చి పాండు, వినయ్, హరికృష్ణ, లక్ష్మణ్‌రెడ్డి, రేవంత్ రక్తదానం చేశారు. వీరికి మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

జాబ్‌మేళాలో 117 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేకు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. 117 మందికి ఉద్యోగాలు లభించాయి. జాబ్ మేళాను వీటిజేఎం - ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. 12 పైగా కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ.15 వేల మొదలుకొని రూ.40 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 117 మందిని ఎంపిక చేసి నియామాక ఉత్తర్వులు టిడిపి నాయకుల చేతుల మీదుగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అపార్ట్‌మెంట్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చినకాకాని హాయ్ ల్యాండ్ రోడ్డులోని ఓ అపార్ట్మెంట్లో యువకుడికి డెంగీ నేపథ్యంలో అపార్ట్మెంట్‌ను కమిషనర్ అలీమ్ బాష సోమవారం పరిశీలించి ప్రత్యేక పారిశుధ్య పనులు చేయించారు. ఈ ఒక్క కేసు మినహా అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో జ్వరాలు లేవని అధికారులు తెలిపారు.

నేటి నుంచి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా 36వ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మధుసూదనరావు జనరల్ సెక్రెటరీ ఎ.గౌతమ్ కిరణ్లు తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు రాష్ట్ర యువజన క్రీడల శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

పల్నాడుకు ఎరువుల పాయింటు కేటాయింపు

ప్రజాశక్తి నాదెండ్ల

నాదెండ్ల మండలంలోని సాతులూరు గ్రామంలోని ఎరువుల రేకు పాయింటును సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్), నరసరావుపేట వారు సందర్శించి పల్నాడు జిల్లాకు సంబంధించి ఎన్ఎఫ్ఎల్ యూరియా 1860ఎంటిఎస్ పల్నాడు జిల్లాకి కేటాయించారని తెలిపారు. ఆయన వెంట నాదెండ్ల మండల వ్యవసాయాధికారి, టి.శ్రీలత, వ్యవసాయ విస్తరణ అధికారి జిపి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

293వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 293 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్, కమిటీ సభ్యులు బి సూర్యప్రకాష్ ప్రారంభించారు. దీక్షలలో వై రమాదేవి, షైక్ ఇమాంభి, ఈ శారమ్మా, టీ దుర్గాభవాని, డిసువర్ణకుమారి కూర్చున్నారు. సుభాని, డి.నాగేశ్వరావు, టి.నాగేశ్వరావు, బాషా, ఎం.ఆశీర్వాదం, ఎస్.దేవరాజు, ఎం.శివకుమారి పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని సచివాలయాల్లో ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు తెలిపారు. ఈ ఆధార్ కేంద్రాలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతిలోని శ్రీ బాల చాముండికా దేవి సమేత శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఆలయ సహాయ కమిషనర్. రేఖ పర్యవేక్షణలో ఉత్సవాల ను నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ రజిత కవచాలంకత శ్రీ బాల చాముండేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు అమ్మవారిని దర్శించు కుని, తీర్థ ప్రసా దాలను స్వీకరించారు.

బాలాత్రిపురసుందరీగా పార్వతీదేవి

ప్రజాశక్తి - యడ్లపాడు

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఎడ్లపాడు మండలంలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ పార్వతీదేవి అమ్మవారిని బాలా త్రిపుర సుందరీ దేవిగా సోమవారం అలంకరణ చేశారు. తొలిరోజున భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

స్పెషల్ ఆధార్ క్యాంపులు

ప్రజాశకి - యడ్లపాడు

మండలంలోని యడ్లపాడు-1 సచివాలయం, జగ్గాపురం ఎంపిపి హెచ్ పాఠశాలల్లో ఈనెల 23, 24, 25, 26 తేదీలలోఆధార్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఆధార్ మొబైల్ నెంబర్‌లింక్ చేయడం, కొత్తగా నమోదు చేయడం, అయిదేళ్ళ, 15ఏళ్ల దాటిన పిల్లల కు బయోమెట్రిక్ అప్డేట్ చేస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

వేతనాల కోసం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఈపూరు

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఈపూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులతో రెండేళ్లుగా వెట్టి చేయిం చుకుంటూ వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గ మన్నారు. కార్మికుల జీవనం కష్టంగా మారిందన్నారు. స్వచ్ఛభారత్ కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం పలు స్కీములు ప్రవేశపెడు తున్నా గ్రామస్థాయిలో మాత్రం అధికారులు కార్మికులు కడుపుకొట్ట డం సిగ్గుచేటన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం ఎంపీడీవో ఎ ఉమాదేవికి కార్మికులు అందజేశారు. ధర్నాలో ఏఐటీయుసి మండల అధ్యక్షుడు ఊట్ల రామా రావు, నాయకులు కె.మల్లికార్జునరావు, పి వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను అల్లం అనంతలక్ష్మి W/o వెంకటేశ్వరరెడ్డి డాక్యుమెంట్ నెం. 3762/ 2015 రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ పోయినవి. దానిని వెతికిన దొరక లేదు. ఎవరికైనా దొరికినచో దయచేసి ఇవ్వగలరు. లేక ఈ మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేయగలరు 9704000313 సమాచారం ఇవ్వగలరు

అల్లం అనంతలక్ష్మి W/o వెంకటేశ్వరరెడ్డి
మాచర్ల(పోస్ట్) మండలం, పల్నాడు జిల్లా

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్. నెం. 24/2024

బిట్వీన్:
శీలం శివారెడ్డి ....వాది
వర్సెస్
కామిరెడ్డి కొండలరెడ్డి తండ్రి : దేవిరెడ్డి, వ్యవసాయం, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం .... ప్రతివాది

పై నెంబరు కేసులో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 24-9-2025వ తేదీన వాయిదా వేసివున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24-09-2025

కొప్పుల రామిరెడ్డి
వాది తరపు న్యాయవాది,
పిడుగురాళ్ళ సెల్ : 9985910068

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.370/2024 ఇన్ ఒ.యస్.నెం.279/2024

బిట్వీన్:
మధీర లక్ష్మీ రెడ్డి .....డి.హెచ్.ఆర్
మరియు
షేక్ బషీర్ అహ్మద్ .....జె.డి.ఆర్.
టు,
షేక్ బషీర్ అహ్మద్, తండ్రి.షేక్ సాహెబ్ పీరం, శాశ్వత నివాసం.డోర్ నెం.28-1-78, కంకరగుంట, పెట్రోల్ బంక్ దగ్గర, గుంటూరు, ప్రస్తుత నివాసం ఫ్లాటు నెం.003,మెడ్ సిటీ, కంకర గుంట,గుంటూరు.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.16-10-2025నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది.16-10-2025

వి.తిరుమల రావు,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్,
గుంటూరు.

Notice
IN THE COURT OF THE PRL.DIST AND SESSIONS JUDGE: GUNTUR
Crl.M.P.No.571/2025
in Crl.Appeal No. /2025

Between:
Kalluri Venkata Ratnam
.... Petitioner/ Appellant
And
Shaik Mohamma
To,
R-1: Shaik Mohammad Gause,
S/o. Mastan,
R-2: Syed Sardar,S/o.Ibraheem,
Both are R/o. Vemuluripadu(Vil),
Phirangipuram(Md),Guntur Dt.

పై నెంబరు Crl.M.P.No.571/2025 పిటీషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:09-10-2025

ఆర్.ఎన్.వంశీకృష్ణ,
పిటీషనరు/అప్పీలెంటు తరపు అడ్వకేట్,
2/1 బ్రాడీపేట, గుంటూరు,
సెల్.94406 33091

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.ఎస్ నెం:933/2024

బిట్వీన్ :
పోలిశెట్టి నాగేశ్వరరావు .... వాది
మరియు
బండ్రెడ్డి నాగపద్మ ..... ప్రతివాది
టు,
బండ్రెడ్డి నాగ పద్మ,భర్త. రవి, ఫ్లాట్ నెం. 9, ఫస్ట్ ఫ్లోర్, డి బ్లాక్, శివారెడ్డి గ్రీన్ వ్యాలీ, బట్టీలు సెంటర్, గోరంట్ల,గుంటూరు జిల్లా

పై నెంబర్ దావాలో ప్రతివాదైన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయమని ది. 22-10-2025 తేదీ కి వాయిదా వేసినారు కావున ఆ రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీల్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారు చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది: 22-10-2025

ఇట్లు
డబ్బూరి వీరాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
గుంటూరు.

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No: 4/2025

Between
షేక్ హుజూతుల్లా .... వాది
మరియు
రుక్మిణి షాపింగ్ మాల్ రెప్ బై ఇట్స్ పార్ట్నర్ Rep by it's partner దామా ప్రియాంక మరియు ఇతరులు . ..... ప్రతివాదులు

To
D1) M/s రుక్మిణి షాపింగ్ మాల్ Rep by it's Partner దామా ప్రియాంక.
W/o భర్త దామా శ్రీకాంత్, డోర్ నెంబర్ 13- 11- 23/2, కొత్రా వారి వీధి,
దర్శి కాంపౌండ్ ,బాపట్ల ,బాపట్ల జిల్లా.
D2) దామా ప్రియాంక W/o దామ శ్రీకాంత్ డోర్ నెంబర్ 13- 11- 23/2, కొత్రావారివీధి, దర్శి కాంపౌండ్, బాపట్ల, బాపట్ల జిల్లా.
D4) ఇప్పే మార్కండేయులు
S/o చలపతిరావు R/o డోర్ నెం.15-14-07, RTC కాలనీ,4 వ లైన్,గుంటూరు.

పై తెలిపిన కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్న గాని, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తేది:07-10-2025న ఉదయం గం.10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ ఏజెంట్ ద్వారా గానీ పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కొనవలెయను లేనిచో మీపరోక్షమున కేసు తీర్మానించ బడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెస్సెల్ కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు
F.A.NO 428/2025

ఇల్లూరి శిరీష, భర్త (లేటు) అప్పారావు,
రెప్రజెంటెడ్ బై GPA హోల్డర్, భాగవతుల పుష్పవల్లి, భర్త తమ్మవరపు శ్రీనివాస ప్రసాద్.
నివాసము: ఫ్లాట్ నెంబర్ 401,
నాయని అపార్ట్మెంట్, కోర్ట్ సెంటర్,
నియర్ పుష్పా క్లినిక్, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా,
......అప్పిలెంట్ / కంపనేట్ కంప్లైనెంట్
మరియు
1) పి.అంజయ్య (ప్రొప్రయిటర్) వినవి
A.P. చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ Reg No. U65992AP2021PTC119252, హెడ్ ఆఫీస్ డోర్ నెంబర్ 29-2-355, 2/10, బ్రాడీపేట, గుంటూరు-522002 ప్రజెంట్లీ రిసైడింగ్ ఎట్ డోర్ నెంబర్ 6/13, అపోజిట్ టూ శాంతి అపార్ట్ మెంట్ బ్రాడీపేట గుంటూరు
... రెస్పాండెంట్ /ఆపోజిట్ పార్టీ

పై నెంబర్ కేసు నందు మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీకు నోటీసు పంపినా తీసికొనని కారణముగా రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెస్సల్ కమిషన్, విజయవాడ, వారు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసును తెలియ చేయవలసినదిగా కేసునెం. ఎఫ్.ఏ.నెం 428/2025 ది.27-10-2025 తేదీ నాటికి వాయిదా వేసి ఉన్నారు. కావున, ఈ కేసులో రెస్పాండెంట్ /ఆపోజిట్ పార్టీ అయిన పి. అంజయ్య గారు ఆరోజు అనగా ది.27-10-2025న స్వయంగా కానీ అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలెను, లేని ఎడలా మీ పరోక్షమున కేసును విచారించి నిర్ణయించబడును అనిఇందు మూలముగా తెలియ జేయడమైనది.

వాయిదా తేదీ:ది.27-10-2025

// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు
ఉండ్రాళ్ళ రవిబాబు,
అడ్వకేట్
Opp. డిస్ట్రిక్ **కోర్టు, ఒంగోలు**
ప్రకాశం జిల్లా. ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెంబర్ 9912971973

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No : 26/2025
IN
OS No : 4/2025

Between
షేక్ హుజూతుల్లా .... వాది/పిటిషనర్
మరియు
రుక్మిణి షాపింగ్ మాల్ Rep by it's Partner దామా ప్రియాంక మరియు ఇతరులు
...... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
R1) M/s రుక్మిణి షాపింగ్ మాల్ Rep by it's partner దామా ప్రియాంక.
W/o భర్త దామా శ్రీకాంత్, డోర్ నెంబర్ 13-11-23/2, కొత్రా వారి వీధి,
దర్శి కాంపౌండ్ ,బాపట్ల ,బాపట్ల జిల్లా.
R2) దామా ప్రియాంక
W/o దామ శ్రీకాంత్ డోర్ నెంబర్ 13- 11- 23/2, కొత్రా వారి వీధి,
దర్శి కాంపౌండ్, బాపట్ల, బాపట్ల జిల్లా.
R3) తల్లా లావణ్య W/o కిషోర్ కుమార్,
డోర్ నెంబర్1- 148,బొడ్డురాయి సెంటర్,
గోరంట్ల, గుంటూరు జిల్లా ,
R4) ఇప్పే మార్కండేయులు
S/o చలపతిరావు R/o డోర్ నెం.15-14-07,
RTC కాలనీ,4వ లైన్, గుంటూరు.

పైతెలిపిన కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్న గాని, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తేది:07-10-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ ఏజెంట్ ద్వారా గానీ పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలెయను లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించ బడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

CHILAKALURIPET MUNICIPALITY

Roc.No:-370/Works/2022/E1 **Date: .09.2025**

E-Procurement Notice

I 1. Number of Works: 2 2. Estimate Contract Value : Rs. 8,40,000/- General
3. Name of Work: Supply of 16 tonnes capacity hydraulic tipper on hire basis Chilakaluripet Municipality
4. Bid Document down loading starting date: 23.09.2025 11.00 AM
5. Last date and time for receipt of Bids: 26.09.2025 04.00 PM
6. Opening date and time :26.09.2025 04.30 PM

II 1. Number of Works: 3
2. Estimate Contract Value : Rs.880912/- (BPS & LRS), General
3. Name of Work: Providing BT patch works and construction of cc drain & culvert- Chilakaluripet Municipality
4. Bid Document down loading starting date: 23.09.2025 11.00 AM
5. Last date and time for receipt of Bids: 01.10.2025.04.00 PM
6. Opening date and time :01.10.2025 04.30 PM
7. Name and Address of the Office :
Sri P.Srihari babu, Commissioner,
Chilakaluripet municipality,Chilakaluripet
Phone: 08647-253994, 9849906585
For other details visit https:\tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 95 / 2023
I.P.No. 17 / 2018

గొత్తుల ప్రసాద్ - పిటిషనర్
Vs
పోతులూరి ధనలక్ష్మి
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R4- **తాటిపల్లి పుష్పలత,** భర్త **శ్రీనివాసులు,**
R/o హనుమాన్ నగర్,
వినుకొండ పట్టణం మరియు మండలం,
పల్నాడు జిల్లా.
అమ్మా,

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ నీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుటవలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందు వల్లన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే08-10-2025ది** న వాయిదా వేయబడి ఉన్నది. పై తేదీన **ఉదయం 10.30 నిమిషములకు** నీవు పై కోర్టు వారియెదుట హాజరై నీ సంజాయిషీ స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా : 08-10-2025

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్స్,
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 96 / 2023
I.P.No. 17 / 2018

గొత్తుల ప్రసాద్ - పిటిషనర్
Vs
పోతులూరి ధనలక్ష్మి
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R4- **తాటిపల్లి పుష్పలత,** భర్త **శ్రీనివాసులు,**
R/o హనుమాన్ నగర్,
వినుకొండ పట్టణం మరియు మండలం,
పల్నాడు జిల్లా.
అమ్మా,

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ నీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుటవలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందు వల్లన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే08-10-2025ది** న వాయిదా వేయబడి ఉన్నది. పై తేదీన **ఉదయం 10.30 నిమిషములకు** నీవు పై కోర్టు వారియెదుట హాజరై నీ సంజాయిషీ స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా : 08-10-2025

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్స్,
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 97 / 2023
I.P.No. 17 / 2018

గొత్తుల ప్రసాద్ - పిటిషనర్
Vs
పోతులూరి ధనలక్ష్మి
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R4- **తాటిపల్లి పుష్పలత,** భర్త **శ్రీనివాసులు,**
R/o హనుమాన్ నగర్,
వినుకొండ పట్టణం మరియు మండలం,
పల్నాడు జిల్లా.
అమ్మా,

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ నీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుటవలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందు వల్లన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే08-10-2025ది** న వాయిదా వేయబడి ఉన్నది. పై తేదీన **ఉదయం 10.30 నిమిషములకు** నీవు పై కోర్టు వారియెదుట హాజరై నీ సంజాయిషీ స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా : 08-10-2025

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్స్,
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

సాగర్ 26 గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి 3,05,809 క్యూసెక్కుల వరద వస్తుండటంతో సోమవారం సాగర్ 26 గేట్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,408 క్యూసెక్కుల నీరు, కుడి కాల్వకు 9500, ఎడమ కాల్వకు 5087, ఎస్ఎల్బీసీకి 2400, లో లెవెల్ కెనాల్‌కు 300, మొత్తం అవుట్ ఫ్లోగా 3,05,809 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.00 అడుగుల వద్ద ఉంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 305.5050 టీఎంసీల వద్ద కొనసాగుతోంది.

జలమయమైన కాలనీని చూపుతున్న స్థానికులు

గుడిపూడి ఎస్టీ కాలనీ జలమయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మండలంలోని గుడిపూడి ఎస్టీ కాలనీలో ఆదివారం కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. 15 ఏళ్లుగా ఈ కాలనీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక తరగతులకు చెందిన పేదలు ఇళ్లేసుకుని ఉంటున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా ఈ కాలనీని మాత్రం పట్టించుకోవడం లేదు. ఒక్క సిసి రోడ్డు మినహా మిగతావన్నీ మట్టి రోడ్లే. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. ఆదివారం రాత్రి మూడు గంటల పాటు కుండపోత వర్షానికి కాలనీ మొత్తం జలమయమైంది. ఇళ్లలోకి నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తమను ఈ బాధల నుండి విముక్తి కలిగించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

చప్టాపై ఏర్పడిన గుంత వద్ద గుడ్డ కట్టి నిలిపి ఉంచిన కర్రలు

వానలకు చప్టా ధ్వంసం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వారం రోజులుగా సత్తెనపల్లి ప్రాంతంలో భారీ వర్షాలతో మండలంలోని నందిగామ వద్ద వాగుపై ఉన్న లో లెవెల్ చప్టా దెబ్బతింతి. వరదనీరు చప్టాపై ప్రవహించడంతో పెద్ద గుంత లేర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గుంత ఉందన్న గుర్తుగా కర్రను పెట్టారు. అర్ అండ్ బి అధికారులు స్పందించి సత్వరం మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

యూరియాను అధికారుల సమక్షంలోనే ఇవ్వాలి

పల్నాడు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 163 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 163 అర్జీలను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్ఒ స్వీకరించారు.

స్కూల్లో కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెంలో డిపెప్ స్కూల్‌లో అనధికారిక కూల్చివేతలకు పాల్పడిన ప్రైవేటు వ్యక్తులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని

వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలోని స్కూల్లో ప్రైవేట్ వ్యక్తులు చొరబడి వంటగది వాటర్ ట్యాంకు, బాత్రూం, చెట్లు కూల్చివేశారన్నారు. ఈ విషయంపై తాము ఎంపిడిఒ, సిపిడిఒకు విన్నవించినా చర్యలు తీసుకోలేదన్నారు. అక్రమార్కుల వివరాలు న్నాయని, దీనిపై తక్షణమే విచారణ జరిపాలని కోరారు.

యూరియాను రైతులకు అధికారుల సమక్షంలోనే సరఫరా చేయాలని, యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టాలని శ్రీనివాసరెడ్డి కోరారు. యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రాజకీయాలకు అతీతంగా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎ.పున్నారెడ్డి, పి.శివారెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, షేక్.కరిముల్లా, రవీంద్రారెడ్డి, రవీంద్ర బాబు, వెంకట్రావు, వెంకటప్పరెడ్డి, హనుమిరెడ్డి పాల్గొన్నారు.

న్యాయం కోసం ఎంత విన్నవించినా..

విద్యుత్ స్తంభంపై మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో కారంపూడి మండలం పెద కోదమగుండ్ల విద్యుత్ లైన్మెన్ ఎం.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్మెన్ పరబ్రహ్మాచారి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యుత్ సరఫరా అయ్యి స్తంభంపై నుండి కింద పడి మంచానికి పరిమితమైన సాగర్ బాబు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, నిందుతులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. న్యాయం కోసం బాధితుడు 10 రోజులగా దీక్షలు చేస్తూ కలెక్టరేట్‌లో, ఎస్ఐ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటానాయక్, పీడీఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్.మస్తాన్‌వలి, జి.రామకృష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసన్న కుమార్, బీసీ నాయకులు బి.శ్రీనివాసరావు తెలిపారు.

గొప్ప సంఘసంస్కర్త గురజాడ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

మహిళాభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ అప్పారావు అని ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని అన్నారు. స్థానిక శాలివాహన నగర్‌లో గురజాడ జయంతి సభను సిఐటియు నాయకులు ఎం.హరిపోతురాజు అధ్యక్షతన నిర్వహించగా అప్పారావు చిత్రపటానికి ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు డి.విమల పూలమాలేసి నివాళులర్పించారు. రజిని మాట్లాడుతూ నాటి సమాజంలో కన్యాసుల్కం, ఇతర దురాచారాలకు వ్యతిరేకంగా కృషి చేశారని చెప్పారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర నాయకులు డి.అమూల్య మాట్లాడుతూ ప్రధాని మోడీ, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తామని అంటున్నారని, అంటే దురాచారలను మళ్లీ నేటి సమాజంపై రుద్ధడమేనని అన్నారు. సభలో నాయకులు కె.సుధారాణి, ఎం.రమాకుమారి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

బిజెపికి అనుకూలంగా ఎన్నికల కమిషన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మైనార్టీ తీరిన ప్రతి ఒక్కరికి ఓటు ఒక హక్కు అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. స్థానిక శాలివాహన నగర్‌లో జరిగిన అధ్యయన వేదికలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో 64 లక్షల ఓట్లను తొలగించడం దుర్మార్గమన్నారు. బతికున్న వారి ఓటర్లను తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు సిగ్గుచేటని చెప్పారు. ఒకవైపు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా లెక్కచేయకుండా ఓట్లను తొలగించే కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ పూనుకుందని విమర్శించారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలంతా గళమిప్పాలన్నారు. కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి కె.సాయి, సిపిఎం సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు ఎం.హరిపోతురాజు, రమాకుమారి పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు స్మార్ట్ ఈ-పాస్ మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రేషన్ డీలర్లకు స్మార్ట్ ఈ ఫాస్ మిషన్లు పంపిణీ చేశారు.

సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లోని 354 మంది రేషన్ డీలర్లకు సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఈ-పాస్ మిషన్లను సోమవారం అందజేశారు. ప్రభుత్వం పాత రేషన్ కార్డులో స్థానంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన నేపథ్యంలో పాత ఈ-పాస్ మిషన్లు స్థానంలో స్మార్ట్ ఈ-పాస్ మిషన్లను ఇచ్చారు.

25 చలో గుంటూరులో రణభేరి సభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, చిలకలూరిపేట

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే యుటిఎఫ్ రణభేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పోస్టర్‌ను నరసరావుపేటలోని జిల్లా కార్యాలయంలో, చిలకలూరిపేటలోని ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రణభేరి జాతాలకు ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, అపూర్వ స్వాగతం పలికారని అన్నారు. 25న నిర్వహించే రణభేరి సభలో 26 జిల్లాల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగ విధానాలపై ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. నరసరావుపేట కార్యక్రమంలో నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, డి.కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు, ఒ.కోటేశ్వరరావు,

ఎం.రామాంజనేయలు, లింగారావు, బాష, డిఎన్.ఎస్ మూర్తి, ఐ.శ్రీనివాసరావు, కె.రవి, జ్యోతిష్, డి.వెంకటేష్, ఎన్.కిరణ్, టి.నాగరాజు పాల్గొన్నారు. చిలకలూరిపేటలో కె.తిరుపతిస్వామి, షేక్ మహమ్మద్ యాసిన్, వి.నాగమల్లేశ్వరరావు, డి.సుధాకర్, హరిప్రసాద్, డి.సత్యనారాయణ, బి.చిన్న హనుమాన్ నాయక్, ఎస్.కోటేశ్వరరావు, జె.పార్థసారథి, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముంపు నివారణ చర్యలేవీ?

వడ్డేశ్వరం ప్రాంతంలో వర్షపు నీలు నిలబడిన కంద పంట, కుంచనపల్లిలో ఓ రైతు వేసిన కరివేపాకు పంటలో నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

ఇటీవల అధికంగా వర్షాలు పడటం పంట పొలాలులో నిలిచిన వ్యర్ధపు వర్షపు నీరు బయటకు పోయే దారి లేక పంటలన్నీ నీటిలోనే నానే పరిస్థితి దాపురించింది. ఈ సంవత్సరం అధికంగా వర్షాలు అనేకసార్లు కురవడం వలన రైతాంగం తీవ్ర నష్టాలు పాలయ్యే పరిస్థితి ఉంది. పొలాలలో నిలిచిన వర్షపు నీరు డ్రైనేజీ కాలువ ద్వారా బయటికి పోయేందుకు గతంలో తీసిన కందకాలు పూడుకుపోయాయి. ఫలితంగా పల్లంగా ఉన్న పొలాలలో నీళ్ళు బయటికి పెట్టేందుకు వీలు లేకుండా పోయింది. పసుపు, అరటి, ఆకుకూరల పంటలు పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి నెలకొంది. వ్యవసాయ అధికారులు ఇప్పటికైనా మేల్కొని రైతుల పంట పొలాలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలి. లేకుంటే రైతులు, కౌలు రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారు. శనివారం, ఆదివారం సాయంత్రం అధిక వర్షపాతం నమోదు అవ్వడంతో నీళ్ల పంట పొలాలలో నిలిచిపోయాయి. తాడేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో రోజుల తరబడి పంటలు నీళ్లలోనే నానే పరిస్థితి ఏర్పడింది. తక్షణమే వ్యవసాయ అధికారులు పంట పొలాలలో ఉన్న వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు ఖందకాలను పోడుకి తీయించి రైతులను ఆదుకోవాలని పలు రైతులు కోరుతున్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి – తెనాలి

పట్టణంలో శిథిలావస్థకు చేరిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ సంజన సింహకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి నుండి గుంటూరు, ఇతర ప్రాంతాలకు ప్రజా రవాణా, సరుకు రవాణా నిమిత్తం దాదాపు 6 దశాబ్దాల క్రితం ఈ బ్రిడ్జిని నిర్మించారన్నారు. బ్రిడ్జిపై మర్రి, రావి చెట్లు పెరుగుతున్నాయని, దీంతో గోడలు పగుళ్ల ఇచ్చాయన్నారు. మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ నాయకులు వై.అశోక్ కుమార్, సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

రామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి–తాడేపల్లి

చదువుకు ఆర్థిక పరిస్థితి ఆటంకం కారాదనే ఉద్దేశంతో ఓ విద్యార్థికి రామ్ చారిటబుల్ ట్రస్ట్ సోమవారం ఆర్థిక సాయం అందజేసింది. తాడేపల్లి మండలం చిర్రావురు గ్రామానికి చెందిన కాటూరి గోపిచంద్ ఎంబీఏ చదువుతూ ఆర్థిక అవసరాల నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న రామ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రామ్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు సోమవారం ఆ విద్యార్థికి రూ.10 వేలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుర పెద్దలు కంచర్ల కాశయ్య,కాటూరి రాము, లచ్చి తులసి దాస్, పి.నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

వంశి హైస్కూల్‌లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి– తాడేపల్లి

స్థానిక ఉండవల్లి సెంటర్లోని వంశీ హైస్కూల్లో సోమవారం దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలు, దశావతారాలు ప్రదర్శించారు. దశావతారాల్లో పది అలంకారాలు విద్యార్థులు ఎంతో రమ్యంగా, మనోహరంగా ముస్తాబై విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా మాస్టర్ మాట్లాడుతూ దసరా అంటే చెడుపై మంచి విజయం సాధించడమని చెప్పారు. ఆస్ఫూర్తితో మంచిని ప్రోత్సహించి ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ శ్రామికుల బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి – ఫిరంగిపురం

ఉపాధి హామీ శ్రామికులకు రావాల్సిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మికుల సంఘం కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశానికి క్రోసూర్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అప్పారావు మాట్లాడుతూ మే, జూన్ నెలలో చేసిన ఉపాధి పనికి సెప్టెంబర్ నెల పూర్తికా వస్తున్నప్పటికీ ఇంతవరకు వేతనాలు రాలేదని ఉపాధి శ్రామికులు ఎలా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి నిధులు విడుదల చేశామని చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు కావటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి హామీ శ్రామికులకు రావాల్సిన బకాయి వేతనాలు అన్నిటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని, కౌలు రైతులకు యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డులు మంజూరు చేయాలని అలాగే అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘ పొనుగుపాడు గ్రామ అధ్యక్షులుగా క్రోసూరు కోటేశ్వరరావు, కార్యదర్శిగా ఎస్.కె.హుస్సేన్, ఉపాధ్యక్షులుగా మాచవరం భాస్కరరావు, సహాయ కార్యదర్శిగా నిడమానూరు మస్తాన్‌వలీ, మరో ఆరుగురు తోటి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్.కె. మస్తాన్ వలి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

జాషువా జయంతి సభను జయప్రదం చేయండి

కరపత్రం ఆవిష్కరిస్తున్న పాశం రామారావు

ప్రజాశక్తి – పెదనందిపాడు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130 జయంతి సభను జయప్రదం చేయాలని గుంటూరు జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు కోరారు. సోమవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 2025వ సంవత్సరానికి సంబంధించి జాషువా కవితా పురస్కారాన్ని ప్రముఖ అభ్యుదయ రచయిత, సాహితీవేత్త తెలకపల్లి రవికి ఇవ్వనున్నట్లు తెలిపారు. సభకు శాసనమండలి మాజీ సభ్యులు ఎంవిఎస్ శర్మ, కె.ఎస్.లక్ష్మణరావు, ఏసి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పి.ముత్యం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ 27న గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కోకన్వీనర్ కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, పి.భువనేశ్వరి, మర్రి లక్ష్మి, పోపూరి సుధీర్, ఎ.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి – ఫిరంగిపురం

సమస్యల వలయంలో ఉన్న జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్.కె.మస్తాన్‌వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పొనుగుపాడు గ్రామంలో రెండు జగనన్న కాలనీలను పర్యటించి కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అనేక సమస్యలను నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. తాము పాములతో సహవాసం చేస్తున్నామని అవి ఎవరిని కాటు వేస్తాయో అని భయంతో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు లేవని, డ్రైనేజీ వ్యవస్థ లేదని, వర్షం వస్తే నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని తెలిపారు. అలాగే లైట్లు వేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదన్నారు. కాలనీలో ఒక బోరు వేశారని కరెంటు లేకపోతే నీళ్లు రావని కిలోమీటర్ దూరం గ్రామంలోకి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ జగనన్న కాలనీల యడల ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఈ కాలనీలో అత్యంత పేదవారు నివాసం ఉంటున్నారని వీరి యొక్క అభివఅద్ధి ప్రభుత్వానికి పట్టదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మాది పేదల ప్రభుత్వమని, పేదలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని ఉపన్యాసాలు ఇస్తున్నారని ఆచరణలో మాత్రం పేదల ఎడల చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం పొనుగుపాడు గ్రామ అధ్యక్షులు క్రోసూరు కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు మాచవరం భాస్కరరావు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఈమని అప్పారావు

రణభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి – మంగళగిరి

ఈనెల 25న గుంటూరులోని జరిగే రాష్ట్రస్థాయి రణభేరి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక యుటిఎఫ్ నాయకులు సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఈ సదస్సుకు మంగళగిరి పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి. ఆంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అడివి శ్రీనివాసరావు, మంగళగిరి మండల అధ్యక్షులు పి.అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చింతా శ్రీనివాసరావు, సహాధ్యక్షురాలు పుష్పావతి, మంగళగిరి టౌన్ అధ్యక్షులు అంకారావు, ప్రధాన కార్యదర్శి యు.ఏడుకొండలు, తుళ్లూరు మండల ప్రధాన కార్యదర్శి టి.భాస్కరరావు, నాయకులు చక్రవర్తి, బాబురావు, పద్మలత, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి – మంగళగిరి

స్థానిక ఎనిమిదో వార్డు ఆంజనేయ కాలనీలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నాయకులు ఇంటింటికి సోమవారం సంతకాలు సేకరించారు. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగుపారుదలు లేక దోమలు పెరిగి, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే మురుగుపారుదలకు చర్యలు తీసుకోవాలని ఐదవ సచివాలయంలో సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఫాగింగ్ చేయాలని విన్నవించారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వీటివలన పిల్లలు భయబ్రాంతులకు గురవుతున్నారని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, స్థానిక నాయకులు డి.రామారావు, టి.హేమసుందరరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మట్టి దిబ్బలు తొలగించాలి

ప్రజాశక్తి – తెనాలి

స్థానిక చెంచుపేటలోని ఉమేష్ చంద్ర జంక్షన్ వద్ద సైడ్ కాలువల నిర్మాణం నిమిత్తం తవ్వి, పనులు పూర్తయినా మట్టి దిబ్బలు అలానే వదిలేశారని, వెంటనే తొలగించాలని సిపిఎం నాయకులు కోరారు. పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఇన్చార్జి కమిషనర్ పి.శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఎం నాయకులు పట్టణంలో సమస్యలపై అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచుపేటలో మసీదుకు వెళ్లే వారికి, మున్సిపల్ ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు మట్టిదిబ్బలు అడ్డంకిగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, బుద్దిస్ట్ సొసైటీ నాయకులు వై.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ముద్దాయిలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి

సబ్‌జైలులో న్యాయమూర్తి తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి సబ్‌జైలును గుంటూరు జిల్లా న్యాయసేవాధి కార సంస్థ కార్యదర్శి మహమ్మద్ జియావుద్దీన్ సోమవారం సందర్శించారు. సబ్‌జైలులో పరిసరాలను పరిశీలించారు. ముద్దాయిలకు అందుతున్న ఆహారపదార్థాలు, సేవలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలకు చట్ట పరంగా ఉన్న హక్కులను వివరించారు. సత్ ప్రవర్తనతో భవిష్యత్తు జీవితం కొనసాగించాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వారికి తెలియచేశారు. న్యాయవాదిని నియమించు కొనే స్తోమత లేని వారికి ఉచిత ప్రభుత్వ న్యాయసహ న్యాయ వాది నియమించే సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. న్యాయమూర్తితోపాటు ప్యానల్ న్యాయవాది బి.ఎల్. లక్ష్మీ కోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని, సబ్ జైలు సూపరింటెండెంట్ వెంకటరత్నం పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

సర్క్యులర్ 10/25ను ఉపసంహరించుకోండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

న్యాయవాదులకు ఇబ్బందికరమైన సర్క్యులర్ నంబర్ 10/25ను హైకోర్టు తక్షణమే ఉపసంహరించుకోవాలని సత్తెన పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం న్యాయవాదులు కోర్టు విధుల ను బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాది మరణిస్తే స్థానిక న్యాయస్థానంలో ఉదయం 10.30 గంటలకు సంతాప సమా వేశం నిర్వహించేవారమని దీన్ని సాయంత్రం 4.15 గంటలకు నిర్వహించుకోవాలంటూ సర్క్యులర్ ఇచ్చారని పేర్కొన్నారు. దీనివల్ల ఎక్కువ మంది న్యాయవాదులు హాజ రయ్యే అవకాశం ఉండదని, సహచర న్యాయవాదికి సరైన సంతాపమూ తెలిపే వీలుండదని అన్నారు. మృతి చెందిన న్యాయవాది వృత్తి విలువలుజూనియర్‌న్యాయవాదులకు తెలి సే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, షేక్ జానీ ఖాజావలి, న్యాయ వాదులు ఎ.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు, ఎస్.బాబురావు, జె.విజయ్‌కుమార్, ఇ.ఏడుకొండలు,యేసురత్నం పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న విజిలెన్స్ అధికారులు

'కృష్ణవేణి'లో విజిలెన్స్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు - 2025 నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఏపీజీబీ హర్ష బెహత హాజరై, విజిలెన్స్ అంటే ఏమిటి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఎలా వ్యవహరించాలో వివరించారు. లంచం ఇవ్వడం నేరం - తీసుకోవడం నేరం అని చెప్పారు. సైబర్ నేరగాళ్లను ఎలా గుర్తించాలి, ఎలా జాగ్రత్తగా ఉండాలి వంటి అంశాలను తెలి పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, రీజనల్

ఉపముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం కలిశారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ను కలిసి మున్సిపాలిటీ పరిధిని విస్తరింప చేసేందుకు పలు గ్రామాలను మున్సిపాలిటిలో విలీనం చేయాలని, పంచా యతీ రాజ్ శాఖ ద్వారా నియోజక వర్గంలోని నూతన రోడ్లు, రోడ్ల మరమ్మత్తులనిధులను మంజూరు చేయాలని కోరారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మినారాయణ

సొలసలో స్వచ్ఛ రథం ప్రారంభం

ప్రజాశక్తి - యడ్లపాడు

"స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా సోమవారం యడ్ల పాడు మండలంలోని సొలస గ్రామంలో స్వచ్ఛరథాన్ని ఎంపి డిఓ, డిప్యూ ఎంపిడిఓ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మండలానికి ఒక వాహనాన్ని కేటాయించారని తెలిపారు. స్వచ్ఛ రథంరోజుకో గ్రామానికి వెళ్తుందన్నారు. ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరు చేయటం, ప్రతి ఇంటి నుండి వచ్చే పొడి చెత్త ప్లాస్టిక్, అట్టపెట్టె, పేపర్, ఇనుము, స్టీలు, అల్యూమినియం వస్తువులను తీసుకొని వాటి ధరకు సమానమైన నిత్యావసర వస్తువులను ఈ స్వచ్ఛ రథం ద్వారా అందజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమలతాదేవి, డిప్యూటీ ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, పంచాయతి కార్యదర్శి నాగిరెడ్డి, గ్రామ నాయ కులు వీరారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గ్రామ పంచాయతీలలో ఆర్థికాభివృద్ధికి సామర్థ్యాలు పెంచు కోవడంపై నేడు, రేపు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ ఇంచార్జ్ అధికారి భీమినేని విద్యా సాగర్ రావు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం గ్రామాలలో ఆదాయం పెంచుకునే విధంగా అధికారులకు శిక్షణ తరగతులు నిర్వ హిస్తున్నామని అన్నారు. శిక్షణా తరగతుల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు డిజి టల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ఉదయం 10:30 నుండి సాయం త్రం ఐదుగంటల వరకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పీసపాడు గ్రామంలో సూపర్‌వైజర్ మైమున్నీసా ఆధ్వర్యంలో పోషణ మహా, పౌష్టికాహార మాసోత్సవాలు, స్వచ్ఛతహి సేవ కార్య క్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బా లింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలు పాటించాలని, హెచ్‌బి గురించి వివరించారు. ఆవులవారిపాలెం గ్రామంలో క్రోసూరు మండల పరిధిలోని దొడ్లేరు సెక్టార్ ఆవుల వారిపాలెం గ్రామంలో పోషకాహార మాసోత్సవాలలో భాగంగా 0-3 సంవ త్సరాల పిల్లలతల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశా మని సూపర్‌వైజర్ రత్నకుమారి తెలిపారు. అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో పల్నాటి ఉత్సవాలు

ప్రజాశక్తి - కారంపూడి

ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కారం పూడి పల్నాటి వీరుల తిరునాళ్ళను ప్రభుత్వమే నిర్వహిస్తుందని ప్రక టించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అం జయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. సోమవారం ఆర్ అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున తిరునాళ్ళ వేడుకలు జరి పేలా కృషి చేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీ లావుశ్రీకష్ణ దేవరాయలు, పల్నాడుజిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియ చేశారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, సొసైటీ అధ్య క్షుడు నాగారపు రామకృష్ణ, చెన్నకేశవ స్వామి ఆలయచైర్మన్ లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు కటికల బాలకృష్ణ, తండా. మస్తాన్‌జానీ, బాలునాయక్, నాగులు నాయక్, పలిశెట్టి రాఘవ, గుర్రపుసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రంథాలయం అభివృద్ధి కమిటీ నియామకం

ప్రజాశక్తి-ఈపూరు

గ్రంథాలయ అవసరాలు, వనరుల సమీకరణలో భాగంగా ఈపూరు శాఖ గ్రంథాలయంలో 11 మంది సభ్యులతో నూత నంగా అభివృద్ధి కమిటీ నియామకం చేపట్టినట్లు గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా మీసాల చిన్నప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎంపీడీవో ఎ.ఉమాదేవి, కార్య దర్శిగా సర్పంచ్ పి.చెంచయ్య, సహాయ కార్యదర్శిగా గోగు ఆంజనేయులు, కోశాధికారిగా గంటా శ్రీనివాసరావ, మరో ఆరుగురు కమిటీ సభ్యులుగా నియమితు లయ్యారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ సహకారంతో గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం డీఎస్సీలో ఉద్యోగం పొందిన ఇద్దరిని సన్మానించారు.

రూ.25 లక్షల బంగారం చోరీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని బ్రాహ్మణ బజార్లో జరిగిన దొంగతనంలో దాదాపు రూ.25లక్షల విలువైన బంగారం, నగదు నష్టపోయామని బాధితులు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల ప్రకారం దొంగతనం జరిగిన ఇంటి యజమాని కొల్లిపర చంద్రశేఖం రావు శనివారం మధ్యాహ్నం తిరుపతి దర్శనానికి వెళ్లారు. అప్ప టికి రెండు రోజుల కిందటే ఆయన భార్య పుట్టింటికి వెళ్ళింది. ఆ సమయంలో చోరీ జరిగింది. సోమవారం ఉదయం తిరుపతి నుండి ఇంటికి వచ్చిన చంద్రశేఖరరావు దొంగతనం జరిగినట్లు గ్రహించి చరవాణి ద్వారా భార్యకు వివరాలు తెలిపారు. ఆమె వచ్చాక ఇద్దరు కలిసి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నవరాత్రుల పండగ సందర్భంగా లాకర్లో ఉన్న బంగారపు వస్తువులు లక్ష్మీ దేవి అలంకరణ కోసం తీసుకొచ్చినట్లు తెలి పారు. పోయిన బంగారు నగల వివరాలు తెలి పారు. రూ.75వేల నగదు కూడా చోరీకి గురై నట్లు తెలిపారు. క్లూస్‌టీం వచ్చి పరిశీలించినట్లు బాధితులు తెలిపారు. మండల కేంద్రం దుగ్గిరా లలో గతంలో అనేక భారీ దొంగతనాలు జరిగాయి. అయితే ఏ ఒక్క కేసునూ ఛేదించ లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

తెరిచిన బీరువా, చిందరవందరగా వేసిన వస్తువులు

తోక శ్రీను (ఫైల్‌ఫొటో)

గాయపడిన పాలపర్తి రమేష్

రోడ్డు ప్రమాదంలో గొర్రెలకాపరి దుర్మరణం

మరొకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని గుంటూరు-మాచర్ల ప్రధాన రహదారి పై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక గొర్రెల కాపరి మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన మేడికొండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని భీమినేని వారిపాలెం వద్ద ఉదయ 7 గంటలకు జరిగింది. వివరాల్లోకి వెళ్తే..భీమినేని వారి పాలెం గ్రామానికి చెందిన తోక శ్రీను (43), పాలపర్తి రమేష్ (40) తమ గొర్రెల మందతో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో గుంటూరు నుంచి మాచర్ల వైపు అతి వేగంగా వస్తున్న కారు వెనుక వైపు నుంచి వారిని ఢీకొట్టింది. ప్రమాదంలో తోక శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు. పాల పర్తి రమేష్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఒక గొర్రె చనిపోగా, నాలుగు గొర్రెలకు కాళ్లు విరిగాయి. ఈ విషయం తెలిసిన వెంటనే మేడికొండూరు పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేక రించారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మేడికొండూరు సిఐ నాగూర్ మీరా సాహెబ్ ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారును డ్రైవర్ షేక్ అబ్దుల్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణ మని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, చినగంజాం మండలం, కడవకుదురు గ్రామం కాపురస్తులు సోమిశెట్టి రాంబాబు S/o సోమిశెట్టి శ్రీ రాఘవరావు నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు మా పేరిట గల ఆస్తికి సంబంధించి లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెంబర్ 4695/1987 తేదీ ది.04-06-1987న గుంటూరు రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడినది ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరి టౌన్ సర్వే కానట్టి నల్లపాడు గ్రామం తాలూకా డి.నెం.540రు దాఖల ఫ్లాట్ నెం.10రు లో పడమర దరి. చ.గ. 130 లు స్థలమును నేను క్రయం పొంది ది. 09-09-2025 వ తేదీన నా పేరిట నల్లపాడు సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో విక్రయ దస్తావేజు నెంబర్ 1034/2025రుగా రిజిస్టర్ చేయించుకుని నా పూర్తి హక్కులతో అనుభవించుచున్నాను ది.16-09-2025న నల్లపాడు సెంటర్ నందు సదరు లింకు దస్తావేజులను జిరాక్స్ తీయించుకొని వెళుతుండగా మార్గం మధ్యలో సదరు దస్తావేజులు 4695/1987 నెంబర్ గల దస్తావేజు కవరు ఎక్కడో జారిపడిపోయినది ఎంత వెతికినను దొరకలేదు కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు

ఇట్లు
సోమిశెట్టి రాంబాబు
ఫోన్ నెం:6303840598

COURT NOTICE
In the court of the Hon'ble 1st Addl. civil Judge, (Junior Division), Tenali
E.P. No. 195/2024 in O.S. No. 468/2019

Between :
Kota Venkatappa Rao ... DHR/ Plaintiff
AND
Tummala Dilip Chakravarthi
... JDR/ Defendant

To,
Tummala Dilip Chakravarthi, S/o Haranadha Babu, R/o Plot No. 202, Mamata Residency, Lenin Street, Gandhi Nagar, Tenali.

పై నెంబరు ఇ.పి.లో మీకు శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను, నోటీసులు అనేకసార్లు పంపిననూ కావలయునని అవాయిడ్ చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా నోటీసుకై ది. 6-10-2025 నకు వాయిదా వేసివున్నారు. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరుగానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనిచో మీ పరోక్షమున ఇ.పి. తీర్మానించబడును.

వాయిదాతేది: 6-10-2025

O/o Peta APitchaiah
Advocate
Shaik Firoj Basha
Peta Prathyusha
Advocate for DHR/Plaintiff
Tenali.
తెనాలి. **Cell : 92930 52501.**

IN THE COURT OF THE IIND ADDITIONAL DISTRICT JUDGE, GUNTUR
O.S. No. 571/2014 in I.A. 46/2025
I.a. 47/2025

Between :
Smt. Vurakaranam Gowri Mahalakshmi Sarada W/o V.S.S.P. Sarma .... Plaintiff
And
Kothuri Kameswara Rao and 8 others
.... Defendants

D1 (R1) : Kothuri Kameswara Rao S/o Late K. Surya narayana, R/o D.No. 5-25-107, 3/1, Brodipet, Guntur, Guntur JCJC

NOTICE

పై నెంబరు దావాలో ది. 28-10-2024న పాస్ చేసినటువంటి Priliminary Decree ప్రకారం భాగ పంపిణీ (Partition) మరియు Main Projets ను పంచమని కోరుతూ పిటీషనర్స్ దాఖలు చేయగా అందుపై R1 అయిన మీకు అనేకమార్లు కోర్టువారి నుండి నోటీసు పంపినను బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారి ఆర్డరుపై, పై చూపిన ఐ.ఎ. 45, 47/2025ల పై మీకు నోటీసు నిమిత్తం ది. 17-10-2025కు వాయిదా అయివున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.ల నుండి పైన చూపిన కోర్టులో హాజరయి మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By the Order of the Court)
వాయిదాతేది : 17-10-2025

Advocate to Petitioners
గుంటూరు. **Guntur Seshu Mohan**
తేది:15-9-2025 **Ph : 9177566566**

30వ తేదీలోగా ఓటరు జాబితాపై ఫిర్యాదుల్ని పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు రూపొందించ టాన్ని మరింతగా మెరుగుపర్చాలన్న ఉద్దేశ్యంతో స్పెషల్ రివిజన్ ద్వారా జిల్లాలోని బూత్ లెవల్ అధికారు లందరూ 2002 ఓటరు జాబితా నుండి 2025 వరకు ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అందిన ఫిర్యాదులను ఈనెల 30 నాటికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆప్, బిఎస్పీ, బిజెపి, కాంగ్రెస్, టిడిపి, జనసేన, సిపిఎం ప్రతినిధులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలు మరింత మెరుగ్గా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచనలు అందించాలని కోరారు. స్పెషల్ ఇన్టెన్సివ్ కార్యక్రమం ప్రతి సంవత్సరం జరిగేదేనని , ఇప్పుడు ప్రత్యేకంగా పెట్టవలసిన అవసరం లేదని ఈవిషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ బూత్ లో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఫారం-7 కూ సంబంది ంచి కేసులు నమోదు చేయడం జరిగిందని , వాటిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని , చర్యలు తీసుకుంటే ఇటువంటివి పునరావతం కావన్నారు. గతంలో 1200 ఓట్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న ఎన్నికల్లో వెయ్యి మందికి ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. వలస కార్మికుల ఆధార్ కార్డు ఎక్కడ వున్నదో అక్కడ వారు ఓటు హక్కు వినియోగిం చుకునేలా చూడాలని, ఒక వ్యక్తి ఒక ఓటు మాత్రమే వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు డోర్ టు డోర్ సర్వే చేయట్లేదన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

జుబేర్‌భాషాను అభినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్

కళ్లం కాలేజి అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

కళ్ళం హరనాథ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్ఎండీ జుబేర్‌భాషాకు తిరుచినాపల్లిలోని భారతి దాసన్ యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. జుబేర్ భాషా 'ఏ ఫ్రేమ్వర్క్ ఫర్ డిమాండ్ బేస్డ్ వేరియేషన్ మేనేజ్మెంట్ ఇన్ రియూసబిలిటీ ఇంజనీరింగ్ ఆఫ్ డొమైన్ స్పెసిఫిక్ సాఫ్ట్వేర్ కాంపోనెంట్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈయనకు భారతీ దాసన్ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ గోపీనాథ్ గణపతి గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా జుబేర్ భాషాను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాశంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బీఎస్‌బీ రెడ్డి, హెచ్ఓడి డాక్టర్ ఏం.డీ సిరాజుద్దీన్ అభినందించారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ రాఘవశర్మ

లలితా హాస్పిటల్‌లో మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

స్వస్థనారి సశక్త పరివార్ అభియాన్‌లో భాగంగా గుంటూరులోని లలితా హాస్పిటల్ ప్రాంగణంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరాన్ని హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి. రాఘవ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మహిళల ఆరోగ్యం కుటుంబం, సమాజ ఆరోగ్యం కోసం ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నిరోధించవచ్చని, కావున ప్రతి ఒక్కరూ ఈ స్క్రీనింగ్ పరీక్షలను వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరం ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు లలితా సూపర్ స్పెషలిటీస్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉంటుందని, బీపీ, షుగర్, బరువు, బిఎంఐ, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తారని, అవసరమైన వారికి ప్యాప్ స్మియర్, అల్ట్రాసౌండ్ బ్రెస్ట్ టెస్టులు కూడా ఉచితంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు స్వాతి, చంద్రహాస్, కావ్య తదితరుల పాల్గొన్నారు.

మలినేనిలో ఎజెంటిక్ ఎఐ కంప్యూటింగ్ హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఎజెంటిక్ ఎఐ కంప్యూటింగ్ హ్యాకథాన్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థినులలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనాత్మక ఆలోచనలు, భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించటమే లక్ష్యంగా రూపొందించినట్లు మలినేని విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ పెరుమాళ్లు అన్నారు. యువత భవిష్యత్తుని దష్టిలో పెట్టుకొని అత్యంత అధునాతన సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు 'ఎజెంటిక్ ఎఐ కంప్యూటింగ్ హ్యాకథాన్'పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐడియా లాబ్స్ సీఈఓ పంకజ్ దీవాన్ , డిఎస్ విభాగాధిపతి ఎన్.హరికృష్ణ , ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రెయిన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మ్యాజిక్ డ్రెయిన్ ఎంతో సహకరిస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత అన్నారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా మూడు లక్షల 20వేల రూపాయలతో 350 మీటర్ల మ్యాజిక్ డ్రెన్ నిర్మాణానికి ఎంపీపీ షేక్ జబీన్ యాడ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మ్యాజిక్ డ్రెన్ నిర్మాణం వలన మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండదని దానివలన దోమల బెడద తప్పుతుందన్నారు ఎంపీపీ షేక్ జబీన్ మాడుతూ పల్లెలు అభివఅద్ధికి పట్టుకొమ్మలని గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొట్టమొదట చింతలపూడి గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టినందుకు మంగళగిరి ఎమ్మెల్యే మరియు ఐటి విద్యాశాఖ మంత్రి లోకేష్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధికి నూతన ఒరవడి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ కార్యదర్శి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో మ్యాజిక్ డ్రెయిన్‌కు శంకుస్థాపన చేస్తున్న అధికారులు

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ప్లాస్టిక్‌ను నివారించాలని ర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రపంచానికే పెనుసవాలుగా మారిన ప్లాస్టిక్‌ని పూర్తిగా నివారించి ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులు వేయాలని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ సూచించారు. సోమవారం తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నట్లు ఆయన పేర్కొన్నారు. వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థు లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హాలు కూడలిలో మానవహారం ఏర్పాడు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సీహెచ్.నాగమణి, డాక్టర్ బి.తిరుపతిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రావమ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు.. వ్యాధులతో జర భద్రం

ప్రజాశక్తి - మంగళగిరి

భారీ వర్షాలు వలన ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా తగిన జాగ్రత్తలను పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కలుషితమైన నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. మూడుసార్లు కన్నా ఎక్కువ నీళ్ల విరోచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనబడితే నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఏఎన్ఎంను కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందాలన్నారు. పిల్లలు వర్షపు నీటిలోకి వెళ్లడం వలన దగ్గు, జలుబు, జ్వరం, ఇన్ఫెక్షన్ గురవటం తోపాటు వర్షపు నీటి పారుదలలో వచ్చే విష జంతువుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు అంటు వ్యాధుల లక్షణాలు కనబడితే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి - పెదకాకాని

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసరావు ప్రజలకు తెలియజేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలు ప్రజా ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని, భారీ వర్షాల కారణంగా కలుషితమైన నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. వృద్ధులు, పిల్లలలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, అంటు వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

వర్షాల కారణంగా అతిసార మరియు ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఫిరంగిపురం అధికారులు వైద్యులు ప్రజలను హెచ్చరించారు. ఫిరంగిపురం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో రవిబాబు తహశీల్దార్ ప్రసాదరావుతో కలిసి వైద్య అధికారులు పలు సూచనలు చేశారు. నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యాని గ్రేస్, ఫిరంగిపురం పిహెచ్‌సి డాక్టర్ ఎం.శ్వేత మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. అత్యవసర సహాయం కోసం డాక్టర్ యాని గ్రేస్ (9346514771) లేదా డాక్టర్ ఎం.శ్వేతా (80088 84959)ను సంప్రదించవచ్చని తెలిపారు.



ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసరావు

ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన ఆర్డీఓ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో భద్రపరచిన ఈవీఎం వీవీప్యాట్స్ గోడౌన్‌ను గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు సోమవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఆయన ఈ గోడౌన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌ను తెరిచి భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫిరంగిపురం తహశీల్దార్ జె.ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఏఈ డి.అరుణ కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి రాము, ఆర్అండ్‌బి (ఎలక్ట్రికల్) అధికారి ఎం. అరుణ్ కుమార్, విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎం.షరీఫ్, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గించడంపై హర్షం

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లు తగ్గించడంపై మంగళగిరి బిజెపి ఆధ్వర్యంలో సోమవారం పాత బస్టాండ్ సెంటర్‌లో హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్, తాడేపల్లి సేవా పక్వాడ ఇన్‌చార్జ్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

బాల త్రిపుర సుందరిగా అమ్మవారు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శివాలయంలో దేవి శరన్నవరాత్రులు మొదటి రోజు భ్రమరాంబ అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టామని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలియజేశారు.

వరగానిలో 'స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్'

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పిహెచ్‌సి పరిధిలోని వరగాని గ్రామంలో స్వస్థ నారి -సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు క్షయ వ్యాధి స్క్రీనింగ్, కాన్సర్ స్క్రీనింగ్, చంటి పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, బిపి, షుగర్ స్క్రీనింగ్, మహిళలకు పోషకహారం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.నందకుమార్, సిహెచ్‌ఓ ప్రసాదస్వామి, ఎంపిహెచ్ఎస్ పి.అరుంధతి, జి.శ్రీనివాస రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కలరాలపై అధికారుల అప్రమత్తం

ప్రజాశక్తి - తెనాలి

మండల పరిధిలోని అంగలకుదురు గ్రామంలో ఒక వ్యక్తికి కలరా సోకిన ఘటనపై అధికారులు అప్రమత్త మయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రామీణ నీటి సరఫరా విభాగం, గ్రామ సచివాలయాలు, డిఆర్‌డిఏ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో తాహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ, ఎంపిడీవో అత్తోట దీప్తి సమీక్ష జరిపారు. రక్షిత మంచినీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కలరా సోకిన వ్యక్తి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారని, అక్కడి నుంచే అనారోగ్యంతో వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని, అలాగే గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఎంపిడీవో మాట్లాడుతూ గ్రామాలలో పారిశు ద్ధ్యం మెరుగుపరచాలని ఆదేశించినట్లు చెప్పారు.

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

27న ఎఎల్ బి.ఇడి కాలేజి ప్లాటినం జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఆంధ్రా లూదరన్ బి.ఈడీ కాలేజి ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్తేర్ రాణి తెలిపారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950లో ఆంధ్రా క్రిస్టియన్ కాలేజిలో ఒక బ్రాంచ్‌గా ఈ కాలేజి ఉందని, తర్వాత 1965లో ప్రత్యేక కళాశాలగా ఏర్పడిందన్నారు. అప్పటి నుండి ఎంతో మంది ఇక్కడి చదివి విద్యాశాఖలో ఉపాధ్యాయ స్థాయి నుండి జిల్లా అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులుగా ఉన్నారన్నారు. కొందరు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, శ్రీ వెంకటేశ్వరా బాలకుటీర్ వ్యవస్థాపకురాలు మంగాదేవి, సినీ నటులు జయప్రకాష్‌రెడ్డి వంటి ప్రముఖులు ఇక్కడ చదివారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బి.ఈడీ, ఎం.ఈడీ కోర్సులతో ఉన్న ఏకైక ఎయిడెడ్ కాలేజీ ఏఎల్ బిఈడీ కాలేజి అని చెప్పారు. ఘన చరిత్ర కలిగిన ఈ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలకు ప్రతి పూర్వ విద్యార్థి హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. సమావేశంలో పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రశాంత్‌కుమార్, పూర్వ డిఇఒ, రఘుకుమార్, పూర్వ విద్యార్థుల సంఘం ట్రెజరర్ డాక్టర్ టి.సుగంధరావు, డాక్టర్ జయప్రసాద్, పి.ప్రేమ్‌కుమార్, డాక్టర్ చంద్రిక, డాక్టర్ ఇన్నారెడ్డి, డాక్టర్ అబ్రహ్మా వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

గురజాడ గృహాన్ని స్మృతి చిహ్నంగా అభివృద్ధి చేయాలి

అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - గుంటూరు

దీనావస్థలో విజయనగరంలో ఉన్న మహాకవి గురజాడ అప్పారావు గహాన్ని అభివద్ధి పరిచి సాహితీవేత్తలకు, సామాజిక మార్పు కోసం తపిస్తున్న ఔత్సాహిలకు స్మతి నిలయంగా రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి పరచాలని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో మాజీ డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ డి.ఎ.ఆర్ సుబ్రహ్మణ్యం, కన్నా మాస్టర్, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ సాంస్కతిక స్థాయి లోపించిన పాలక పక్షాలతో తెలుగు సాహిత్యానికి, సమాజానికి విఘాతం కలుగుతుందన్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక లాంటి రాష్ట్రాలు ప్రాచీన రచయితలను గుర్తు చేసుకుంటూ గౌరవిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌లో గురజాడ, కందుకూరి, గిడుగు, జాషువా లాంటి మహనీయులను విస్మరించడం బాధాకరమన్నారు. సాంస్కతిక మరణం జాతి మరణానికి దోవ తీస్తుందన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతు సాంస్కతిక వారసత్వాన్ని భావితరాలకు అందించ లేని సమాజం పతనమౌతుందన్నారు. స్వదేశీ ఉద్యమానికి మంచి వారధిగా నిలిచి దేశమును ప్రేమించుమన్న లాంటి గేయాలను అందించిన గురజాడ చిరస్మరణీయుడన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతు సెప్టెంబర్ 21న జరిగే గురజాడ జయంతి ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్సవంలా నిర్వహించాలని, విజయనగరంలోని గురజాడ గృహాన్ని స్మృతి చిహ్నంగా ఏర్పాటు చేయాలని, గురజాడ పేరుతో విజయనగరంలో సాంస్కతిక విశ్వవిద్యా లయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నవంబర్ 30న విజయనగరంలో గురజాడ వర్ధంతి రోజు సాహితీ ప్రియులతో, పౌర సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. 1880 లోనే అంధ విశ్వాసాలపై పాశు పతాస్త్రంగా తన కవిత్వాన్ని ప్రయోగించారని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల గురజాడ అప్పారావు గృహాన్ని అభివృద్ధి చేస్తామని, స్మారక చిహ్నాన్ని నిర్మిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన కేంద్ర గ్రంథాలయానికి గురజాడ అప్పారావు పేరు పెట్టాలని కోరారు. ప్రొఫెసర్ డి ఏ ఆర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నేటి ప్రజా ప్రతినిధులు తెలుగు సాహిత్యానికి ఎనలేని కషిచేసిన మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ నేటి ప్రభుత్వాలు కాంట్రాక్టర్లను, అవినీతి పరులను మార్గదర్శకులుగా చూపెడుతూ గురజాడ లాంటి మహనీయులను విస్మరించడం తగదన్నారు.

పోటీ పరీక్షలపై టిజెపిఎస్ కాలేజీలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక టిజెపిఎస్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ.వి. నారాయణ స్థాపించిన కౌండిన్య ఐ.ఎ.ఎస్. అకాడమీ అధ్వర్యంలో కళాశాలలోని ఎంబిఎ విద్యార్థులకు పోటీ పరీక్షలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కౌండిన్య అకాడమీకి చెందిన సీనియర్ శిక్షకులు డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ నేడు వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖలలో విస్తతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయనీ, విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకొని, కషి, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం అయితే తప్పక విజయం సిద్ధిస్తుందని చెప్పారు. ఎంబిఎ విద్యార్థులకుండే కమ్యూనికేషన్, పరిపాలనా నైపుణ్యాలతో ప్రైవేట్ రంగంలోనే కాకుండా, ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా బాగా రాణించగలరని అన్నారు. కార్యక్రమంలో కౌండిన్య అకాడమీ అధ్యాపకులు ఎస్. నవీన్, కె.నాంచారయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనితాదేవి, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ యు.రవికుమార్, వాణిజ్య విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 291 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ నిర్వహణలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు సూచించారు.సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ , డిఆర్ఓ ఎన్ ఎస్ కె ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , గంగరాజు , గుంటూరు ఆర్డిఓ కే.శ్రీనివాస రావు , ఈ.డీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ ప్రజల నుండి 291 ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ విభాగాధిపతులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

తురకపాలెం బాధితులకు పరిహారం ఇవ్వాలి

తురకపాలెంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని వివిధ దళిత, ప్రజాసంఘాలు బాధితులతో కలిసి గ్రీవెన్స్‌ల ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్‌లో భైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వ తప్పిదం వల్లే జరిగిందని, కావున రూ.కోటి పరిహారం ఇవ్వాలన్నారు. గతంలో ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటే ఇన్ని మరణాలు సంభవించేవి కావని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కావున గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల పట్ల అత్యంత హేయంగా మాట్లాడిన ఎమ్మెల్యే రాజీనామా చేయాలన్నారు. ఆయా డిమాండ్లపై పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో జాయింట్ కలెక్టర్ వారి వద్దకు వచ్చి మాట్లాడారు.

పరిహారంపై ప్రభుత్వం ఆలోచన చేస్తున్నామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యల గురించి కూడా చర్చిస్తున్నామన్నారు. త్వరలో ఆవిషయాలను వెల్లడిస్తామని చెప్పటంతో ఆందోళన విరమించారు. ఆందోళనలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జి.జాన్‌పాల్, మాల మహాసభ నాయకులు మల్లెల వెంకట్రావు, వివిధ సంఘాల నాయకులు బి.స్టాలిన్‌బాబు, నీలాంబరం, సిహెచ్.వాసు తదితరులున్నారు.

గుంటూరు ఛానల్ విస్తరణలో రైతులకు పరిహారం పెంచాలి

గుంటూరు ఛానల్ విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి పరిహారం పెంచాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పెదనందిపాడు మండలం, రావిపాడు గ్రామం, గిరిజవోలుగుంటపాలెం గ్రామాల రైతులు వినతిపత్రాలు అందజేశారు. గిరిజవోలుగుంటలో రిజిస్టర్ భూమికి రూ.12 లక్షల చొప్పున, రెండున్నర రెట్లు పెంచి, ఎకరాకు రూ.30లక్షలు ఇస్తామని మొదటి చెప్పారన్నారు. కానీ గతేడాది మార్కెట్ వ్యాల్యూ రూ.37.50 లక్షలు ఉందని, తాము అంతా చిన్న సన్నకారు రైతులమని రిజిస్ట్రేషన్ వ్యాల్యూపై మూడు రెట్లు పెంచి ఇవ్వాలని కోరారు. అదే విధంగా రావిపాడులోని నల్లరేగడి భూములు చాలా సారవంతమైనవని, గ్రామంలో 38 నుండి 50 ఎకరాలు సేకరిస్తున్నారన్నారు. తమ భూములకు ప్రత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదైన రాయితీ రేటు చాలా తక్కువగా రూ.8లక్షలే ఉందని, బహిరంగ మార్కెట్‌లో రూ.40 లక్షలు

ఉన్న భూమికి రెండున్నర రెట్లు పెంచి ఎకరాకు రూ.20 లక్షలు ఇస్తామని చెప్పటం సరికాదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్లు పెంచి పరిహారం ఇవ్వాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్, నాయకులు ఆదినారాయణ, బి.శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు, రైతుల పి.శ్రీనివాసరావు, జి.రాంబాబు, బి.శ్రీనివాసరావు, సూరయ్య చౌదరి తదితరులున్నారు.

ఎఎన్‌యు దూరవిద్య ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు సంబంధించిన నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు, వర్సిటీ ఇన్చార్జి రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్ లు సోమవారం విడుదల చేశారు. దూరవిద్య కేంద్రం పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం 10 పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష జరిగిందన్నారు. ఎంబీఏకు 600 మంది దరఖాస్తు చేసుకోగా 444 మంది పరీక్షకు హాజరు కాగా 435 మంది అర్హత సాధించారన్నారు. ఎంసీఏకు 128 మంది దరఖాస్తు చేసుకోగా,82 మంది పరీక్షకు హాజరు కాగా,80 మంది అర్హత సాధించారన్నారు. వర్సిటీ వెబ్‌సైట్ www.anucde.info నుండి ఫలితాలు పొందవచ్చు అన్నారు.

గుంటూరు ఛానల్ భూ సేకరణకు రూ.120 కోట్లు మంజూరు చేయాలి

పెదనందిపాడు రౌండ్‌టేబుల్ సమావేశంలో శాసన మండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్ విస్తరణ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 60వేల ఎకరాలకు సాగునీరు, 60 గ్రామాలకు తాగునీరు అందుతుందని, ఈ ఛానల్ విస్తరణను పూర్తి చేయడానికి భూసేకరణకు రూ.120కోట్లు కేటాయించి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని మాజీఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యాన జరిగిన 'గుంటూరు ఛానల్ పొడిగింపు - కార్యాచరణ' రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. లక్ష్మణరావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రధానంగా ప్రజల కోరుకున్న వాటిలో గుంటూరు ఛానల్ పొడిగింపు, వరికపూడిశల ప్రాజెక్టులు కీలకమైనవి అని తెలిపారు. నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారానే ఆయా ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం గతంలో జిల్లా కలెక్టర్లను, మంత్రులను, ముఖ్య మంత్రులను కలిసి సమస్యను వివరించామని తెలిపారు. ప్రస్తుతం, గతంలో ఉన్న ముఖ్య మంత్రులు తప్పకుండా చేస్తామని హామీలు ఇచ్చిన అమలు జరగలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం మరల మొదటినుంచి భూసేకరణకు గ్రామసభలు జరుపుతుందని తెలిపారు. భూసేకరణకు కేవలం 30 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. భూసేకరణకు

అవసరమైన రూ.120 కోట్లు వెంటనే కేటాయించాలని కోరారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన కాలువ పొడిగించి సాగునీరు అందించాలని కోరారు. ఈ అంశంపై త్వరలోనే రైతుల బృందంతో జిల్లా కలెక్టర్ ను, ఉన్నతాధికారులను, ముఖ్యమంత్రిని కలిసి ఈ ప్రాంత ప్రజల గొంతుకను వినిపిస్తామని తెలిపారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతు గుంటూరు ఛానల్ పొడిగింపు వల్ల ఈ ప్రాంత రైతులు రెండు పంటలు పండించుకోవచ్చు, కరువు కాటకాలు బారిన పడకుండా ఉంటారనని, ఈ సమస్య మీద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేశామని, కాలువ తవ్వే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాము. నల్లమడ రైతు సంఘం సీనియర్ నాయకులు నరిశెట్టి ఆచార్యులు మాట్లాడుతు గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ ఆధు నీకరణ పై కొల్లా వెంకయ్య తో కలిసి సుదీర్ఘ కాలంగా పోరాటాలు చేస్తూనే ఉన్నామని, గ్రామాలలో ప్రజలను కలసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావా లన్నారు. మాజీ ఎంపిపి నర్రా బాలకృష్ణ మాట్లాడుతు గుంటూరు ఛానల్ పొడిగింపు అంశంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా ఉన్నారని, ఎమ్మెల్యే రామాంజనేయులు సహకారంతో నిధుల కేటాయింపులు కోసం ప్రయత్నాలు చేస్తాము. పారిశ్రామికవేత్త మద్దన రాఘవయ్య మాట్లాడుతు గుంటూరు ఛానల్ పరిధిలోని 50 గ్రామాల ప్రజలు కదిలి రావాలి. మనం ప్రాంతం అభివృద్ధి చెందడానికి తోడ్పడే కాలువ పొడిగింపు పనులు పూర్తి కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమావేశంలో బాపట్ల జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య గుంటూరు ఛానల్ పొడిగింపు ప్రాధాన్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివరావు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, పోపూరి సుధీర్, ఆశీర్వాదం, ప్రజా సంఘాల నాయకులు నూర్ భాషా సుభాని సాహెబ్, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, పి సలీం తదితరులు పాల్గొన్నారు.